# నాయనమ్మ సిన్మాపిచ్చి

రచన: శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి

శంకరం, వాళ్ళ, నాయనమ్మ అనే రెండు శాల్తీలలోనూ శంకరం నాయనమ్మదే పై చెయ్యి. కారణం ఆస్థి అంతా ఆవిడదే. ఇంకా ఆస్థి చేతికివ్వక పోవడం మూలాన్నే మనమడు తనమీద ఆపాటి ప్రేమైనా కనబరుస్తున్నాడని అంటుందావిడ పొరుగు వాళ్ళతో. నాయనమ్మ పేరు లచ్చమ్మ.

శంకరం కంటె ఆవిడే ఎక్కువ సిన్మాలు చూస్తుందంటే ఎవరూ నమ్మరు. కాని నిజమంతే. రిలీజయిన ప్రతి కొత్త సిన్మా ఆవిడ కళ్ళబడకుండా తప్పించుకో లేదు. భర్త పోయిన రోజుల్లో దిగులు దూరం చేసుకుందుకు, కాలక్షేపానికి సిన్మాలు చూసేది. అప్పుడప్పుడు పొరుగువారికి మదుపుపెట్టి ప్రక్క వూళ్ళోని మంచి సిన్మాలు కూడా చూసొచ్చేది. ఎప్పుడేనా శంకరం 'నీకింత సిన్మాల పిచ్చేమిటి నాయనమ్మా?' అని ప్రశ్నిస్తె ఆవిడకు ఒళ్ళుమండేది. ఇదిగో మనవడా నేను డబ్బు దుబారా చేస్తున్నానని అనమోక! కాపోతే సిన్మాలెక్కువ చూస్తాను. తప్పేమిటి? పురాణానికి పోతానను, నాలుగు మంచి ముక్కలు చెవినబడతాయి. దానుపయోగం అంత మటుకే. మంచి మంచి దృశ్యాలు, నేత్రానందం కావాలంటే సిన్మాలే చూడాలి, సిన్మాకీ జై అంటూ శంకరం మీద విరుచుకు పడిపోతుంది.

'పోన్లే, యీావిడది మహా అయితే సిన్మాల పిచ్చి, ప్రమాదం గల మరేపిచ్చి కాదు' అని సర్దుకు పోయేవాడు శంకరం.

ఆవిడలో వున్న మరో సుగుణం అమె వెళ్లిన ప్రతిసినిమాకూ శంకరాన్ని కూడా పంపడం, శంకరం అందుకు సంతోషిస్తాడు.

మొదట్లో సిన్మాలు చూసి ఆనందించడం వరకే ఉన్న ఆ పిచ్చి రాను రాను 'కనీసం ఒక్క సిన్మాయేనా తియ్యాలి' అనేంతవరకు ముదిరిపోయింది. ఆవిడ మొగుడు వ్యాపారంలో లక్షలు గణించాడు. యాభై ఎకరాల లంక పొలం కూడా ఉండె.

ఆ నాయనమ్మకు ఆవిడ కోరిక నెరవేరడం ఒక్కటే కావాలి. లాభనష్టాల సంగతి ఆవిడ బేరీజు వేసుకోదు. ఆవిడ కోరగా, కోరగా, దూరదృష్టిగల శంకరం సిన్మా తీయడానికి ఒప్పుకున్నాడు. ఆ సిన్మా ఎలా తీశాడో చదవండి.

నాయనమ్మ, శంకరం యిద్దరూ నటించాలి గనక ముందుగా వాళ్ళిద్దరితోనే సిన్మా ప్రారంభమవుతుంది.

కారున్న మిత్రుడు డాక్టర్ మురళీ శంకరానికి సహకరించాడు. నాలుగైదు రోజులకో మారు వచ్చి నాయనమ్మగారి ఆరోగ్యం బాగా లేదనీ, ఇప్పుడు షూటింగ్ వద్దనీ వాదించేవాడు. తనకు తానే డైరెక్టర్‌గా పరిచయం చేసుకున్నాడు

లక్ష్మమ్మ పిక్చర్స్ అని పేరుపెట్టి పోష్టర్స్ అచ్చు వేయిస్తామని, కథ సిద్ధంగా వుందనిచెప్పేవాడు.

నాయనమ్మకు సిన్మా షూటింగ్ ఎలా వుంటుందో తెలీదు. ఆ వీక్‌నెస్ ఉపయోగించుకుని వాళ్లిద్దరూ డబ్బు వేరే వేరే పద్దులమీద ఖర్చు చేస్తున్నారు నాయనమ్మకు తెలీకుండా. ఓ సుముహూర్తాన కొబ్బరికాయ కొట్టి పూజ చేసి నులకమంచం మీద కూర్చో బెట్టారు. శంకరం ఆవిడ కాళ్ళకు నమస్కరించి 'ఆశీర్వదించు నాయనమ్మా, విదేశాలకి చదువుకోసం వెళ్ళాలి' అంటాడు అదీ సీను. శంకరానికి నటన చేత కాదు, డైలాగ్స్ ఎలా పలకాలో తెలీదు.

భావప్రకటన అసల్లేదు. 'అలా కాదురా శంకరం, కొంచెం మూడ్ తెచ్చుకోవాలి, నాయనమ్మను విడిచి వెడుతున్నందుకు విచారం కనబర్చాలి ముఖంలో' అనేవాడు మురళి తనెప్పుడూ యాక్ట్ చెయ్యకపోయినా ఏవో కొన్ని పడికట్టు రాళ్ళవంటి మాటలు వినుండడంవల్ల, నాయనమ్మకు మటుకు డైలాగ్ అట్టే లేదు 'జాగ్రత్తగా వెళ్లిరా నాయనా' అనడం తప్ప, ఆ పిసరు డైలాగ్ చాలదని యింకా తనకు ఎక్కువ సంభాషణలు వుండాలని పేచీ పెట్టిందావిడ. మిత్రులిద్దరూ అందుకు ఒప్పుకోలేదు. 'పెద్దవాడైపోవడం మూలాన పెద్ద డైలాగులు పలకలేరు. సరిగాపలకలేరు' అని అభ్యంతరం చెప్పేవారు. ప్రక్కన టేప్ రికార్డర్ ఆన్ చేసి ఆవిడ మాట్లాడింది రికార్డ్ చెయ్యడం మళ్ళీ కాసేపున్నాక 'ఇదే మళ్ళీ సిన్మాలో వినిపిస్తుందని హాంగు చెయ్యటమూ, ఇదే యిద్దరి దినచర్య. మహాశివరాత్రికి సిన్మా విడుదలై పోతుందని బహు నమ్మకంగా చెప్పేవారు.

Tel : Export. Phone : 153

ఏనుగు బ్రాండ్

CARNATAKA KNITTING COMPANY
INDIA
CKC

సి. కె. సి. బనియన్లు
ధరించుటకు హాయినిచ్చును.
అన్నిచోట్ల దొరకును.

తయారించువారు

The Carnataka Knitting Co.
Post Box No. 252
TIRUPUR-2.

పర్ఫక్ట్‌గా రావాలని పదిరోజులు ఆలశ్యం రావాలని పదిలోజులు ఆలస్యం చేశారు. కెమారామన్ చేత నాలుగు స్టిల్స్ తీయించారు. నాయనమ్మకు, టూపైని నటీనటుల్ని, గాయక శిఖామణుల్ని బుక్ చెయ్యాలంటూ ఓ రెండు మూడు వేలు జేబులో వేసుకుని మద్రాసు అవీ చక్కగా తిరిగొచ్చేశారు. ఎవరూ సరైన వాళ్లు దొరకలేదని.

నాయనమ్మ 'అయితే సిన్మా ఆగిపోయినట్టేట్రా' అని పలువిధాల గోలపెట్టేది. 'లేదు, లేదు, ఆగిపోనివ్వం మళ్ళీ ప్రయత్నిస్తామంటూ డబ్బు గుంజారు.

వాళ్ళ ప్రయత్నాల్లో వాళ్ళుండగా నాయనమ్మకు మాట పడిపోయింది. 'అయ్యో మనవడా ఇదేం రాతరా! ఉన్న ఒక్కడైలాగూ పలికే అదృష్టం పోయింది' అని మాట్లాడలేదు, గనక అభినయం మాత్రం చేసేది. దానికి తోడు బ్లడ్ ప్రషర్ కూడా వచ్చింది'

చివరకు మహాశివరాత్రి పుణ్యకాలంలో (నిజానికి వాళ్ళ సిన్మా రిలీజవవల్సిన రోజున) టపా కట్టేసింది. మహత్తరమైన ఆమె కోరిక తీరకుండానే.

సిన్మాలో కాకపోయినా జీవితంలో నటించి ఆష్ట్రాల్ ఓ అమాయిక ప్రాణిని మోసగించి

# -: మానవ జీవితంపై పరిసరాల ప్రభావాలు :-

రచన : శ్రీ వి. ఎస్. ఆర్. మౌళి

భూమ్మీదుండే ప్రతీ చరాచరపు మైలు స్థలంలోను మనిషీ తనచుట్టూ వున్న భౌతిక వాతావరణంతో పోటీ పడి జీవిస్తూ వుంటాడు. భూమ్మీదుండే సహజ పరిసర ప్రభావం మానవునిమీద ఎంతయినా వుంది. మానవుడు తను నివసించే పరిసరాల్లో ఎన్నో యిబ్బందులు ఎదుర్కోవాలి. మార్పులకు అలవాటు పడాలి. పరిసరాల్ని బట్టి తనకి తగిన రక్షణ కల్పించుకోవాలి. వీటి నన్నిటిని ఒక పరంగా భావించి, సంఘజీవిగా బ్రతకడానికి నిరంతర యత్నం చేస్తూనే వున్నాడు. మానవునికి, పరిసరాలకి వుండే సంబంధం కాస్త బలమైనదే.

తనచుట్టూ వుండే పరిసరాలనుండే మనిషి తనకు కావలసిన ఆహారం, బట్టలు, తలదాచుకోవటానికి గూడు మొదలయినవన్నీ పొందగలుగుతున్నాడు. చుట్టుప్రక్కల నున్న ప్రకృతినుండే అతడు నాగలి, ఏతం మొదలగు వ్యవసాయపు అవసరాలు, ఇతర పనిముట్లు సంపాదించి అన్నివిధాల ఉపయోగం పొందగలుగుతున్నాడు.

వేట, వ్యవసాయం, పారిశ్రామిక మయిన పనులు మొదలయినవన్నీ మనకి వివిధరకముల పరిసరములనుండి లభించినవే. మనకి లభించు బొగ్గు, నూనెలు, ముడి యినుము మొదలయినవన్నీ మనకి భూమినుండి లభ్యమయినవే.

పరిసరాలు, జనాభా : ఇంకొక చిత్రమేమిటంటే, తనకి కావలసిన సౌకర్యములన్నీ లభించినా మనిషి ఒంటరిగా తన భార్యా బిడ్డలతోనే జీవించలేడు. అతనికి 'పొరుగు' కావాలి. సంఘ జీవనమే మనిషికి సదా వాంఛనీయం. అనాదినుండి, క్రమక్రమంగా కాలమానపరిస్థితుల మార్పు చెందేకొలదీ మనుజులు జట్లు జట్లుగాకూడి 'సమాజము'నే దానిలో సభ్యులయ్యారు. మనుష్యుల సంఖ్య పెరుగుతూ వచ్చింది.

జనాభా పెరగటానికి ముఖ్యకారణం యీపరిస్థితుల ప్రాబల్యం ఒకటి అని చెప్పాలి. కొన్ని శీతల దేశాల్లోను జనాభా తక్కువగా వుంటుంది. దీనినిబట్టి మనిషికి పరిసరాలకి అవినాభావ సంబంధ ముందనే కదా అర్థం.

మానవుని జీవన విధానం ముఖ్యంగా మూడు పెద్ద మార్పులతో మలుపు తిరిగింది. మొట్టమొదట మొరటు పనిముట్లు వుండేవి. ఈ సమయంలో మనిషి కేవలం ఆహారాన్వేషి మాత్రమే. మొరటు పనిముట్లు రావడంతో (బహుశా బాణం కావచ్చు) అతడు జంతువులను చంపడం నేర్చాడు. పండ్లు, కాయలు కోయటం నేర్చాడు.

ఇక రెండవ మెట్టు ఎప్పుడైతే మనిషి వ్యవసాయం చేయటం, ఇంటివద్ద జంతువులను పెంచటం ప్రారంభించాడో, అప్పుడే అతని జీవితంలో మరొక నూతనాధ్యాయం ఆరంభమైంది. బహుశా మానవుడు వ్యవసాయం మొదట నైల్ లోయలో నేర్చుకున్నాడేమో. అప్పుడతనికి ప్రకృతే ఉపాధ్యాయురాలు.

ఎద్దుకి, గుర్రానికి, గొర్రెకి దున్నటం నేర్పి తన వ్యవసాయం సాగించి తిండిని సంపాదించేవాడు. కానీ యివన్నీ పచ్చిక తినే జంతువులే గనుక అతడు ఎప్పటికప్పుడు క్రొత్త పొలాలను వెదుక్కుంటూ పోయేవాడు. ఇది స్థిరమైన జీవన విధానం కాదు.

18వ శతాబ్దములో ఆవిరి యంత్రం రావటంతో మనిషి తనజీవితంలో మూడవ మెట్టు ఎక్కాడని చెప్ప వచ్చును. విద్యుత్తుతో నడిచే యంత్రములు అమలులోనికి వచ్చాయి. ఆధునిక పారిశ్రామిక యుగానికి ఆదినాంది. మనిషి చేయాల్సినపని యంత్రాలు చేయసాగాయి. మనిషికి కావలసిన సామగ్రిని అమర్చి పెట్టగలవీ యంత్రాలు. క్రమంగా విజ్ఞాన, సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందాయి. ఎరువులు తయారు కావటంతో, ఎందుకూ పనికిరాని భూములు కూడా సస్యశ్యామలంగా రూపొందాయి. అందుకు నిదర్శనం జపాన్.

ప్రకృతి సిద్ధమైన పరిసరాలు: వాతావరణం, భూములు, ఖనిజ సంపద, నీరు, మొక్కలు, జంతువులు,

---

నందుకు మిత్రులిద్దరూ విచారిస్తూంటారు. ఆవిడ ఆబ్దీకం రోజున ఇలా అనుకుంటారు.

'నయం కాదుం? నాయనమ్మ చెప్పినట్లల్లా ఆడేస్తేనే నేమైపోదు నీపాటికి?' అని శంకరం అంటే-

'ఏదో నీదయవల్ల మెడ్రాస్‌లో పని కూడా చూసుకు రావడం జరిగింది' అని మురళీ అంటాడు స్నేహితుడి పట్ల కృతజ్ఞత చూపిస్తూ.

మోసం తెలియని నాయనమ్మ లైఫ్ సైజు ఫొటో మాత్రం బోసిగా నవ్వుతూనే వుంటుంది.